# ధర్మసాధని

[బ్రాహ్మ్యసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౧. సంచిక ౧౫.

కాకినాడ:—శనివారము, ౪, ఏప్రిలు, ౧౯౨౧.

చందా సం॥ రు. ౩ విడిసంచిక అ ౧.

ఓమ్.

"శా. ఎన్నోప్రాణులు పుట్టు గిట్టు మరిటన్ ?
నేమైన మే లున్న దే ?
విన్నం గానని యీ మనుజీవనము, తండ్రీ!
నిష్ఫలంబే కదా !
మున్నీట న్మణులట్లు నీగుణగణంబుల్
దేవి జీవించెదన్ ;
సన్నున్ ధీవరు జేయవే దయ ;
సనంతా ? భక్తచింతామణీ."

## బహిష్కరింపుడీ.

——:⸺$⸺:——

ఉ. త్రాగిన నోరువాసన బు
ధావళి దగ్గర జేరనీయ రు
ద్యోగులు గౌరవింప రను
రాగముతో సతి పల్కకుండు దు
ర్యోగము సంభవించు నవ
రోధము గల్గును దెల్వి కెంతయున్
బాగును గోరలేని మధు
పానము సేయుట మానగా దగున్.

ఉ. వాంతిని గల్గజేయు దన
వా రెవరో ? పెరవార లెవ్వరో ?
సుంతయు దోపనీయదు వ
చోవిభవంబు నశింపజేయు బ్రా
ణాంతము గూడ దెచ్చును మ
హా ధనమున్నను నూడ్చి పెట్టు నా
పంతము జ్ఞానమున్ చెడిది
పాపము నియ్యది పుణ్యమంచనన్.

ఉ. చీపురు లేక యూడ్చుటకు
జేటలు లేకయె చెర్గు గొంటకున్
దీపము లేక చూచుటకు
డిండికి నూకలు లేక యుండగా
బాపడు పాలకై జనని
పాదములం బడి యేడ్చుచుండ సం
తాపము లేక మూఢ్యమె ప్రి
ధానత జెందగ ద్రాగ బోదియే.

ఉ. ఇంటికి గప్పులేక పడ
కింటికి ముంగిటి తల్పులేక వా
కింటను జాపలేక పర
కీయుల పంచల రోజు లెట్టులో
గెంటెడు మిమ్ము బోటులకు
గేనల మీ మదు వేల ? కాన వె
న్వెంటనె దీక్షతో విడి వి
వేకము జెందుడు పెద్ద లానరన్.

ఉ. స్వాదు జలంబులున్ ఫలర
సంబులు క్షీరములెన్నొ యుండగా
గాదని వాని బోవిడిచి
కల్లును ద్రావిన మోక్ష మున్నదే ?
పేదఱికంబు నాపి కుల
పెద్దలలోపల గొప్ప దెచ్చునే ?
మీదును గాంచియైన నిటు
మీదట మీరు బహిష్కరింపుడీ.

కొప్పివ్వాడి శేష వేంకట కాశీపతి.

———

# భారత జాతీయత.

—:o:-:o:-:o:—

[శ్రీ రవీంద్రనాథ ఠాకూరు గారు.]

II.

పాశ్చాత్య నాగరికతలో నుండెడు గొప్ప తనమును, ప్రాచ్య దేశములకు చూపవలసిన బాధ్యత అమెరికాపై బడియున్నది. ఐరోపా మానవ స్వభావమునందలి విశ్వాసమును గోల్పోయి, అవిశ్వాసి గాను బలహీనము గాను మారిపోయినది. అమెరికా మాత్రము అట్లు గాదు. అన్నిటియందును విశ్వాసమును గోల్పోయి నిస్సారముగా మారలేదు. ఈ దేశస్థులు, ప్రస్తుత స్థితికంటె కోటిరెట్లు ఉన్నతమైన స్థితి యున్నదని గ్రహించుచునే యున్నారు. విజ్ఞానము మాతో బైట మిగుల ముందునకు నడుచుచున్నది. సాధారణముగా మంచివి కాకపోవుటయే గాక హానికరమైన దురహంకార లక్షణములు కొన్ని ప్రపంచమున గలవు. అవి మన అభివృద్ధిని భంగపరచుటకు, బయటకు పోనీయకుండ నాపు గోడలవలె గాక, దగ్గరకు పోయిన వెంటనే గ్రుచ్చుకొని హానిచేయు బ్రహ్మజెముడు పొదలవలె నుండును. అట్టి పొదలవంటి దుర్లక్షణములను ఐరోపా ఖండము వందలకొలది సంవత్సరములనుండి పెంపుచేయుచున్నది. అవి చుట్టును దట్టముగాను, ఎత్తుగాను పెరిగి ఛేదింప శక్యముగాకుండ పెరిగిపోయినవి, తన ఆచారములను చూచుకొనిన గర్వము దేహమంతటను బాగుగా వ్యాపించినది. ఇది కేవలము అన్యాయమని నేను చెప్పజాలను. కాని గర్వమనునది యేస్థితిలో ఉదయించినను ఎందు కుదయించినను తుదకు అహంభావము గాను గ్రుడ్డితనము గాను మారి యెవరినైనను నాశము చేయును. ఈ గర్వము కూడ, చురుకుతనమును పుట్టించుటకై యిచ్చెడు మందులు, తాత్కాలిక ఉద్వేగమును కలిగించినట్లే మొదట కొంత యభివృద్ధిని కలిగించును గాని తుదకు కుదిరిన కొలదిని మందబారి, చెడు త్రోవలకు ద్రిప్పి పాడుచేయు దురహంకారమును పుట్టించును. క్రమ క్రమముగా ఐరోపా తన బాహ్య అంతర్వ్యస్థితులయందు గర్వముతో మిగులవారి పోయినది. తాను పాశ్చాత్య ప్రదేశమనియు, ఆప్రదేశమునందుండెడి లక్షణములు మాత్రమే తనయొద్ద నున్నవనియు ననెడు మాటను మరవపోవుటయే గాక వీలు దొరకినప్పుడెల్ల నితరులను కించెపరచుటకు, తన గొప్పతనమును ప్రయోగించుచుండును. ఈ కారణము చేతనే తనలో నుండెడు గొప్ప తనమును ప్రాచ్యదేశములకు చూపలేక పోవుటయు, అనేక వేల శతాబ్దముల నుండి కష్టపడి సంపాదించిన ప్రాచ్యదేశముల మహా విజ్ఞానమును మంచి దృష్టితో గ్రహింపలేక పోవుటయు, సంభవించినది.

అమెరికా ఖండమునందు జాతీయ అలవాట్లును, పూర్వ సాంప్రదాయములు పెల్లగింప నశక్యము కానంతగా ప్రజల హృదయములలో వేళ్లు పాతుకొనలేదు. ఐరోపాఖండము అతి నేర్పుతో తన చిరకాల చరిత్ర నాధారము చేసికొని, తన గొప్పతనమును ప్రపంచమునకు ప్రదర్శించుచున్నది. స్థిరపడిన సాంప్రదాయములను గలిగిన అట్టి ఐరోపాఖండములో నింతవరకు స్థిరపడని పద్ధతులను గల అమెరికా పోల్చి చూచికొనుచు తన న్యూనతను [illegible]

...రంభమయి తన వాణిని వర్తమానమున నుండెడు ప్రజలకు మాత్రమే గాక భవిష్యత్సంతానమునకు గూడ దిక్కులు మారు మ్రోగునట్లు వినిపించుచున్న యీ మహా పరివర్తన సమయమున అమెరికా యొక్క నిష్కళంక చరిత్రయే, ఐరోపాఖండము ఏ ఆదర్శమును పొందుటకు ప్రయత్నము చేసి సగముదూరము ప్రయాణము చేసి మధ్య తన గమ్యస్థానమును మరచినదో, ఆ గమ్యస్థానమును చేర్పగల జగద్వాణి యొక్క ఆహ్వానమును అంగీకరించుటకు తోడ్పడగలదు. ఐరోపా తన బలగర్వము చేతను, దురాశ చేతను ప్రలోభనములలో బడి, మార్గమునుండి తప్పిపోయినది.

ప్రత్యేక వ్యక్తులలో గల మనోస్వాతంత్ర్యము మాత్రమే గాక, అప్రస్తుతమును, అన్యాయమును అయిన విషయములును లేని మీ చరిత్ర సంబంధమైన స్వాతంత్ర్యము కూడ మీరు రాబోవు సంతతికి నాగరికతా ధ్వజము నెత్తి కనుపరచుటకు మీ కర్హత నిచ్చుచున్నది. ఐరోపాలోని ప్రతి జాతి వారును గూడ ప్రపంచమునందలి యితర ప్రాంతములందు, తమ అధికారమునకు కొందరు జనులను లొంగదీసికొని యున్నారు. అట్టి కార్యము వారిలోని నైతిక సానుభూతిని మాత్రమే గాక తమకంటె భిన్నమైన జాతుల యొక్క స్థితిగతులను అర్థము చేసికొనుటకు అవసరమైన జ్ఞాన సంబంధమైన సానుభూతిని కూడ చంపివేయుచున్నది. ఆంగ్లేయులు హిందూదేశమును సరిగా అర్థము చేసికొనుట అసాధ్యము. ఏలననగా ఆదేశము వైపునకు వారు స్వార్థరాహిత్య హృదయముతో చూడనే చూడలేదు. ఇంగ్లండును జర్మనీతో కాని, ఫ్రాన్సుతో కాని పోల్చి చూచిన యెడల హిందూ తత్వ శాస్త్రమును గాని, భాషావిజ్ఞానమును గాని సంపూర్ణముగ గాని, ఏమాత్రము సానుభూతితో గాని చదువుకొనిన వారు చాల తక్కువగా కనబడుదురు. జాతి సంబంధమైన స్వార్థపరత్వమును, అహంభావమును, ఎక్కడ మిక్కుటముగా నుండునో అక్కడ నిట్టి ద్వేషమును, ఉదాసీన భావమును నుండుటలో ఆశ్చర్యము లేదు. కాని మీ చరిత్రలో అట్టి స్వార్థచింత యేమాత్రమును లేక పోయిన కారణము వలననే మీరు జపానీయులు పాశ్చాత్య నాగరికతను నేర్చుకొనుటలో సహాయము చేయగలిగిరి. ఆ కారణము వలననే చీనా దేశము కూడ తన అపాయకరమైన స్థితియందు విశ్వాసముతో మీ సహాయముకొరకు చూడగలిగినది. మీ రిదివరలో నెట్టి లోభమునకు లోబడని చారిత్ర గల వారగుటచే, రాబోవు సంతతియొక్క బాధ్యత అంతయు నిజముగా మీ మీదనే ఆధారపడియున్నది. కనుక ప్రపంచములోని అన్ని దేశములలోను అమెరికా భవిష్యత్స్థితిని గూర్చి యెక్కువ మెలకువతో నుండవలయును. తన దృష్టి యెంతమాత్రమును మాంద్యము కాగూడదు. మానవ స్వభావమునందు తనకుగల విశ్వాసము తన యౌవన బలముతో పాటు మిక్కిలి బలిష్ఠమై యుండవలెను.

వివిధజాతులను ఒక్క సంఘములో నిముడ్చుకొనుచున్న విషయమున అమెరికాకును, ఇండియాకును పోలికగలదు.

అన్ని జాతులకును నిజమైన ఐకమత్యమును కలిగింపదగిన విషయమును కనుగొనుటకై మాదేశమున మేము ప్రయత్నములను చేయుచున్నాము. కేవలము రాజకీయమైనదో, వ్యాపారసంబంధ...

మా ప్రయత్నములతో సంతుష్టి పడజాలరు. గొప్ప విజ్ఞానముగలవారును, శక్తిగలవారును మాత్రమే సమస్త జాతులను కలుపదగిన ఆధ్యాత్మిక ఏకత్వమును కనుగొనగలరు. వారే దానిని అనుభవము లోనికి తెచ్చుకొన గలుగుదురు. ఇతరులకు బోధ చేయగలరు.

హిందూ దేశమునకు జాతీయత అను దానియొక్క నిజమైన భావము తెలియనే తెలియదు. నా చిన్నతనమునుండియు, ఈశ్వరుని కన్నను, మానవత్వముకన్నను 'జాతి' నే యెక్కుడుగ పూజింపవలెనను బోధనలలోనే పెరుగుచు వచ్చినను, ఆ యభిప్రాయము కన్న నేను కొంచెము ఉన్నతస్థానమునకు పోతినని విశ్వసించుచున్నాను, మానవత్వము యొక్క ఆదర్శముల కన్న దేశమే ఉత్కృష్టమైనదని బోధించు విద్యపై మా దేశీయులు ఘోర యుద్ధమును సలిపి దాని రూపుమాపిన తమ హిందూదేశమును తిరిగి సంపాదించుకొందురని నా దృఢవిశ్వాసము.

హిందూ దేశమునందలి విద్యాధికులు మా పూర్వులకును వారి సాంప్రదాయములకును వ్యతిరేకములైన విషయములను కేవలము చరిత్రనుండి తీసి తమ దేశ జీవితమున ప్రవేశ పెట్టుటకై ప్రస్తుతకాలమున ప్రయత్నపడుచున్నారు. ప్రాచ్యదేశము కూడ తన జీవిత ఫలితములు కాని యనేక విషయములను తనలోనికి చొప్పించుకొనుటకై శ్రమపడుచున్నది. పాశ్చాత్య పద్ధతుల నవలంబించుట చేతనే, తనకు శక్తి సామర్థ్యములు కలిగినవని జపాను దేశము తలచుచున్నది. కాని తాను అనేక వేల సంవత్సరములు కష్టపడి సంపాదించిన నాగరికత యంతయు క్రమముగా నశించిన పిదప తనవి కానివి, తన హృదయమునకు సంబంధింపనివి అయిన విదేశనాగరికత ఆయుధములు తమ వేరు స్వరూపముతో నిలిచిపోవును. తన అభివృద్ధి అంతర్యమునుండి వచ్చినది గాకపోవుటచే బాహ్యరూపమును దాల్చి యుండును.

ఐరోపాకును కావలసినంత పూర్వచరిత్ర కలదు. తన యొక్క బలనైపుణ్యము లన్నియు తన చరిత్రయందు కనబడుచుండును. హిందూ దేశస్థులు ఇతరదేశస్థుల చరిత్రలను, వారి కార్యములను, ఎరువు తెచ్చుకొనగూడదనియు, తెచ్చుకొని వానిని తమ వానితో కలిపి కలగూరగంప చేసిన యెడల, ఆత్మవినాశము చేసికొనినవారగుదురనియు గ్రహించి, అట్టి పనిని చేయకుండ నుండుటకు సంకల్పించుకొనవలెను. నీ జీవితమునకును నీ అభిరుచులకును సంబంధింపని విషయములను నీవు ఎరువు తెచ్చుకొని నీ జీవితమునందు ప్రవేశ పెట్టుకొంటివేని అవి నీజీవితమును వినాశము చేయుటకు మాత్రమె తోడ్పడును.

ముక పాశ్చాత్య నాగరికతతో పోల్చి చూచుకొని ఆమార్గముననే ప్రయాణము చేయబూనుట వలన హిందూదేశమున కెట్టి ప్రయోజనమును కలుగనేరదని నా నమ్మకము. ఇతరులు మనల నెంత హేళనము చేసినను మన మార్గమును పట్టి మనమే పోవుచు దేశ జీవితమును అభివృద్ధి చేసికొందుమేని మనకు అపారమైన మేలు కలుగగలదు.

నూతన విషయములను మనకు బోధించునవియును, మన మనస్సులకు జ్ఞాన వికాసమును కలుగజేయునట్టివి యును, అయిన అనేక సత్యములు కలవు. అవి బహుసులభములైనవి. వానిని మనము బహునేర్పుతో సంగ్రహించి మనకు తగిన రీతిగ వానిని నుపయోగపరచవలెను. కాని మన అంతర్య హృదయమునే మార్చునవియును, మన జీవిత ప్రవాహమును వేరు మార్గమునకు మరల్చునవియును అయిన అనేక విషయములు కలవు. మన ప్రాచీన సాంప్రదాయములను పోగొట్టుకొని అట్టి వానిని మనము స్వీకరింపబోవుటకు ముందు, మనము చాల నిదానించవలసియున్నారము. మానవుని యొక్క చరిత్రలో చురచుర లాడుచు తమ చురుకుతనముచేతను కాంతిచేతను కన్నులను మిరుమిట్లుగొలుపు తారాజువ్వల వంటి విషయములు చాలవచ్చును. ఈ తారాజువ్వలు, మన గృహములలోని మామూలు చిన్న దీపములను మాత్రమే గాక, యెల్లప్పుడును విడువక ప్రకాశించు నక్షత్రములను జూచి కూడ హేళన జేయుచుండును. ఈ హేళనను చూచి మన గృహములలోని దీపములను దీసి యావల పారవేయవచ్చునా? మనము శాంతచిత్తముతో నా పరిహాసములను భరించి ఈ తారాజువ్వలకు తాత్కాలిక కాంతియే గాని చిరకాలముండు స్వభావము లేదనియు. ఏది తన శక్తికి కారణమగుచున్నదో అదే తన నాశమునకు తోడ్పడుచున్నదనియు, దాని వలననే ఒక్కసారిగ తళుకు బెళుకులు కనుపించుచున్నవనియు మనము గ్రహించవలెను. వాని యొక్క ఉత్పత్తికిని లాభమునకును అవసరమైన దానికంటె నెక్కువ శక్తిని వినియోగపరచుట చేతనే వెంటనే నాశమై పోయినది.

ఏమయినను మా జీవితము ద్వారానే మా ఆదర్శములు బయటకు వచ్చినవి. అట్టి తారాజువ్వలను చేయవలెననెడు కోరిక మాకును పుట్టెనేని యేదో విధముగా మేమును చేయగలము. కాని అంత బాగుగా నుండకపోవచ్చును. కారణము దానిని చేయుటకు కల్పించుకొనిన సంకల్పమును, చేసిన పదార్థమును కూడ. వేరగుట చేత వాని యంత బాగుగానుండవు. మేము మాకు గలిగిన సర్వస్వమును వినియోగపరచి రాజకీయ జాతీయతనే నిర్మింప దలపెట్టితిమేని, స్విట్జర్లండు తన కుండిన ధనమానసిక శక్తులను ఇంగ్లండు కంటె గొప్పదైన నావికాబలమును నిర్మింపవలెనన్న ఆశతో వినియోగపరుప దలచిన నెట్లుండునో యట్లుండును.

ఏది తన అహంకార బలముచేత తాత్కాలికముగ ప్రపంచములో గొప్పగా నిలువబడినదో యది ఒక్కటే మానవుని యొక్క అభివృద్ధికి సర్వకాలముల యందును సర్వ ప్రదేశములందును మార్గమని తలచుటయే దీనిలో గల గొప్ప పొరపాటు.

త. న. శ.

సత్యమేవజయతే

ధర్మసాధని

శనివారము, ౯, ఏప్రిలు, ౧౯౨౧.

# సంవత్సరాది.

నేను సంవత్సరాది. క్రొత్తవత్సరము నేటినుండి ప్రారంభించును. క్రొత్తవత్సరము వచ్చుటయన ఒకపేరు (రౌద్రి) పోయి మఱియొక పేరు (దుర్మతి) వచ్చుటయేనా? నేటినుండి అర్థవిహీనమైన, నవమాసరహితమైన కాలవిభాగమొకటి ప్రారంభించుటయేనా? ఈరోజున పండుగ ఊరక నేతిమూపాకు జరపుటయేనా? కాలముయొక్క స్వభావము, జీవనముయొక్క విశేషత్వము ఏమాత్రమెఱింగిన వారైనను ఆతీరున తలంపరు.

జీవనప్రవాహినియె కాలము. నవనవశోభావిలసితమగు నిరంతర ఘటనాపరంపరయె జీవనము. సృష్టియందు ప్రతిజీవియు నూతన రూపముతో, నూతన తేజముతో, నూతన మహిమతో ప్రభవిల్లుచున్నది. ప్రతి జీవియందు ఎప్పటికప్పుడు నూతన ఘటనయె ఘటిల్లుచున్నది. కాలమునందు ఒక్క నిమిషమైనను నూతన సౌందర్యము లేక పాతగిలి యుండుటలేదు. చిర నూతనత్వమునె జగత్తున గాంచుచున్నారము. నూతనత్వమున ఆనందము కలదు కాన, కాలప్రవాహమున సదా ఆనందమనుభవించుచున్నాము. నూతన శశోదయము ఆనందకరము. నూతనవత్సరాగమనము ఆనందదాయకము.

నూతనవత్సరారంభముతో నూతన జీవనము ప్రారంభమగునని సంతోషముతో మనము పండుగ చేసికొందము. నవజీవనమునకు ఆయత్తులగుదము. జీవన సంస్కరణమునకు వలసిన నూతన శపథములు తీసికొందము. పరమేశ్వరుడు మనదీక్షల నాశీర్వదించును గాక! మన యత్నములు ఫలింపజేయును గాక!

# ధర్మప్రబోధము.

ఈనవవర్షారంభమున ఆంధ్రదేశము గాంధిమహాత్మునివలన ధర్మప్రబోధము బడసినది. గాంధిమహాత్ముడు రాజకీయ ఆదర్శము స్పష్టీకరించుచున్నాడు. సాంఘిక సమత్వము ప్రతిపాదించుచున్నాడు. నైతిక పారిశుద్ధ్యము పురిగొల్పుచున్నాడు. ధార్మిక మాధుర్యము చవిజూపుచున్నాడు. కేవలరాజకీయ విషయములతో, కేవల సాంఘికవిషయములతో, కేవల నైతికవిషయములతో, కేవల ధార్మికవిషయములతో జీవించు వికలాత్ములు పలువురు గలరు. వారిది అంశిక జీవనమె గాక వికృతమును విరుద్ధము నగు జీవనము. ధార్మికముగ స్వతంత్రులట; సాంఘికముగ బానిసలట. సాంఘికముగ స్వతంత్రులట; రాజకీయకముగ బానిసలట. ఏమి వైపరీత్యము! జీవనమున స్వాతంత్ర్యమో యుండిన, అది యొక ప్రక్కనుండి మఱియొక ప్రక్కన నుండకుండునా? నెత్తురు దేహములో నొకవైపుననె ప్రవహించుచుండిన రెండవవైపునకు పక్షవాతము వచ్చినదని వెంటనె చెప్పవచ్చును. అట్లనె ఆత్మీయ జీవనమునను. రామమోహనుని వాడ్క, జీవనముయొక్క ఏకత్వము గమనించి సర్వతోముఖ జీవన వికాసమునకు పాటుపడుచుండుటచే, గాంధిమహాత్ముడు మాకు ప్రియతముడగుచున్నాడు. రామమోహనునివలె, జీవనముయొక్క వివిధ ప్రకరణములు ధర్మసంపూరితము చేయుటకు యత్నించుచుండుటచే, గాంధిమహాత్ముని యెదుట మేము కరములు జోడించుచున్నాము. నవవత్సరము మొదలిడునప్పుడు గాంధిమహాత్ముడు మన యాంధ్రదేశమును ప్రబోధించుట తటస్థించినది. ఆతని యుపదేశమందలి విషయముల మదినిల్పి నూతన వత్సరమును తదనుగుణముగ గడపుటకు కృతనిశ్చయులమగుటయె మన విధాయకము.

గాంధిమహాత్ముని బోధనలను మననము చేయుటకు, విశుద్ధ హృదయులగుటకు, దీక్షాపరులగుటకు, ఆతనిచేతనే యేర్పరుపబడిన జాతీయవారము వత్సరారంభమున వచ్చుటయు మిక్కిలి సమయోచితముగ నున్నది. ఈ ౬వ తేది మొదలు ౧౩వ తేదివరకు గల దినములు పవిత్రదినములని భావింతుము గాక! ఆదినములలో వలసిన చిత్తసంస్కారము, జీవన సంస్కారము పొందుటకు ప్రయత్నింతుము గాక! జాతీయవారము [illegible] గాక!

స్వరాజ్యము సంపాదింపబూనుట పాపము గాదు. స్వరాజ్యము పొందలేనివారు స్వర్గరాజ్యము పొందుదురనుట 'ఉట్టి కెక్కలేనమ్మ స్వర్గానికి ఎక్కుతుందనుట' వలె నుండును. ముక్తి కొరకు భుక్తి కావలెను. స్వర్గరాజ్యము కొరకు స్వరాజ్యము కావలెను. స్వరాజ్యము ప్రతిదేశమున నుండవలెననునది అతి సామాన్యసత్యము; వివేకవంతులందరు అంగీకరించిన విషయము. కాని దానిని సంపాదించుటయందు మాత్రము అసంగత కృత్యములు, అక్రమచర్యలు, అధర్మకార్యములు మనము సలుపగూడదు మనము కొన్ని విధముల యోగ్యత కలిగియుండిననే గాని స్వరాజ్యమైనను లభింపదు. ఆయోగ్యతను గూర్చి ప్రయత్నించక 'స్వరాజ్యము, స్వరాజ్యము' అని కేకలు వేయువారు ఉన్మత్త ప్రలాపులు. సక్రమముగ, సగౌరవముగ పాటుపడుచు వలసిన యోగ్యత బడయుచు స్వరాజ్యము కాంక్షించుట, పొందుట ఏమాత్రము తప్పుగాదు. స్వరాజ్యప్రయత్నమున దేశీయులు అనుసరింప వలసిన వానియందు ధర్మము ముఖ్యము.

విద్యాలయములు, పంచాయితీలు, రాట్నములు స్థాపించుటకు, అస్పృశ్యత, త్రాగుడు మానుటకు, దీక్షలు తీసికొనుడు; అన్నిటికంటెను అహింసావ్రతము, సర్వమానవ ప్రేమవ్రతము ముఖ్యములు గాన వానియందు ప్రథమమున దీక్షితులు కండు. మనము స్వరాజ్యోద్యమము ధర్మసంబద్ధముగ జరపిన మన దేశాభ్యుదయమే గాక ఇంతవరకు స్వార్థపరత్వముచే ప్రాచ్యులకు పాశ్చాత్యులకు కలుగుచున్న సంఘర్షణములు సమసిపోయి, యావత్ప్రపంచశాంతియు చేకూరుననుటకు సందేహము లేదు. హిందూదేశము ద్వారమున నె ప్రపంచమునకు నేడు ధర్మప్రచారము గావలసియున్నదని నమ్మి ధర్మమును ఏకారణముననను విడువకుందుము గాక!

## పంచమ సంచలనము.

—c—o—o—

శ్రీ కొప్పవిడి శేష వెంకట కాశీపతి గారిట్లు వ్రాయుచున్నారు.

కపిలేశ్వరపుర గ్రామమున రమారమి ౨౦౦ పంచమ గృహములును, ౧౦౦ వరకు మాదిగల ఇండ్లును గలవు. మాదిగ వారెవరును అమలాపురం సభకు బోయినట్టు తెలియదు. కాని పంచములనబడు ఆది హైందవులు, రు ౩౦ లు చందా వసూలు జేసికొని ౨౫ గురు వరకు సభకు బోయియుండిరట. వీరాసభను జూచి యానందించి వచ్చిన పిమ్మట మద్యపానము

బెక్కం డీ) వరకే విసర్జించినట్లును దెలియవచ్చినది. తగిన బోధకులు లేనిలోపము వలనను బోధకులకు పాధి జూపువిధి లేనిలోపము వలనను గాని, నిమ్నజాతులయందు గుణగ్రహణ పారీణత, యుక్తాయుక్త జ్ఞానము లేకపోలేదు. ఈకులములలో బాచా మతీ విధానమున దగవుల దీర్చుకొను పద్ధతి నేటికిని జీవించియున్నది. తగినకృషి యొనరించినచో మద్యపానమును నిర్మూలింప వచ్చునని తోచుచున్నది.

## భాగ్యరెడ్డి వర్మగారు.

—:o:-:o:-:o:—

సనాతనాంధ్ర వంశ ప్రకాశకులును భాగ్యనగర (దక్షిణహైదరాబాదు) నివాసులును నగు శ్రీ భాగ్యరెడ్డి వర్మగారిని చూచుభాగ్య మీవారము కలిగినది. వారు వినయాది సుగుణసంపన్నులు. సదయహృదయులు. దేశభక్తులు. ఏలూరు పంచమాంధ్ర సభ కధ్యక్షులై వారిచ్చిన యుపన్యాసము భావగాంభీర్యము కలిగి యగ్రవర్ణముల వారి యుల్లముల నుద్రేకములూగించివేసినది. నిమ్నజాతుల కష్టనష్టములు కన్నుల గట్టిపెట్టినది. పైజాతుల నిర్దయత్వమును క్రౌర్యమును తలపించి పశ్చాత్తాపముకలుగ జేసినది. పండితుల తలలు వంకింపజేసినది. నవముగ్గురు నగ్రజాతులకు నాడు పెట్టిన మొట్టికాయలు నల్లతాతిగుండెలనైన నీరుచేసినవి. అందలి భావములు గ్రహింపజాలిన భాగ్యజులకు కనక, దివాకరాది మహాకవులీ సనాతన భారతవంశమున జనియించుట కేమి సంశయము గలిగించినది. అప్పుడప్పుడు స్వకులస్థులకు చేసిన హెచ్చరికల గమనించినచో స్వాతంత్ర్య సంపాదనమునకై యావద్భారతీయులు నేడాంగ్లేయులమీద నెక్కుపెట్టిన సహాయనిరాకరణాయుధమునే తామును పూనవలయునని ఘంటాపథముగా చాటుచున్నట్టు విశదమగుచున్నది.

అగ్రజాతులే నిమ్నజాతుల కనుపుమంటను కనిపెట్టి రగులకుండ చల్లార్పకుండినచో గృహకల్లోలము సంభవించి స్వరాజ్య సంపాదనము దూరమగుటయే గాక మహాపాదప్రకరమై ఘోరమైన సంఘవిప్లవము సంఘటిల్లక మానదు. గంధిమహాత్ముడు నిమ్నజాతుల నీచత్వమును నివారించినగాని మనకు స్వరాజ్యలక్ష్మి లభింపనేరదని ముమ్మాటికి నొక్కి వక్కాణించుచున్నాడు. కనుక అగ్రజాతు లీ సందర్భమున దేశకాల పాత్రముల నాలోచించి యథార్థముగురీతి నవ

మరియు రెడ్డిగారు శాకాహారులగుట మాత్రిమే కాక జీవరక్షా ప్రచారక మహామండలి (దక్షిణ హైదరాబాదు) పక్షమున నుపదేశకులుగా నుండి యహింసావ్రతమును బోధించుచు నాచరించుచుండుట ప్రశంసాపాత్రము. అహింసనుగూర్చి వారు చేసిన రెండుపన్యాసముల యందును అపూర్వవిషయము లనేకము బోధించిరి. వారియుపన్యాస ధోరణి ఆదిపూడి సోమనాధరావుగారి యుపన్యాసమును అభినయమును తలపించుచు పండితపామర జన హృదయాకర్షకమై యొప్పుచుండును. వీరి యుపన్యాసమును విన్న సనాతినాంధ్ర సోదరులు కొందరు ఆక్షణమునుండియే మద్యమాంసాదులు మానివేయు చున్నామని ప్రతిజ్ఞలుచేసిరి. ఒక బ్రాహ్మణుడు కూడ ప్రతిజ్ఞచేసెను. వారి యుపన్యాసము శ్రోతల హృదయసీమల వశకర్చుకొని నిరంకుశ రాజ్యము చేయుననుట కింకేమి నిదర్శనము కావలెను.

మం. వేంకట శర్మ.

## లేఖలు.

కపటప్రేమలకు మోసపోకుడు.

పంచమ సోదరులారా నాయొక్క మనవి:—

నిమ్న జాత్యుద్ధరణమునకై త్రికరణశుద్ధిగా పాటుపడుచున్న మహనీయులు పెక్కురు గలరు. అట్టి వారికి మనమందరము మనఃపూర్వకముగా వందనము లర్పింతుము గాక ! దేశాభిమానులును జాత్యభివృద్ధికై తమ జీవితమును వ్యయపర్చు లోకమాన్యులును నిమ్న జాత్యభ్యుదయమునకై పెక్కు యిడుములు పడుచు పట్టినపట్టు విడువక శ్రద్ధతో కార్యములను చక్కబెట్టు చుండిరి.

ఇట్టి మహనీయులలో మేమొకరముగా యెన్నబడు చుంటిమని క్రైస్తవసోదరులు యెలుగెత్తి నుడువుచుండిరి. వీరు పంచములను యేవిధముగా బాగుచేయుచుండిరో మీరు కూడ యోచింతురు గాక. పంచములను పంచములుగా నుంచి బాగుచేయుచుండిరా ? లేక మతాంతరులను జేసి బాగుచేయుచుండిరా ? మతాంతరులై బాగుపడుచున్న వారు పంచము లెట్లనబడుదురు ? వీరు మన హీనజాతు లభివృద్ధిలోనికి తేత వృద్ధిలోనికి తేవచ్చును ? కాని వీరట్లొనరింపక లేనిపోని యుపన్యాసముల నిచ్చుచు మనలను కొండ నెక్కించెదమని భ్రమపరచి డబ్బులాగి వారు స్వలాభము గురించి పాటుపడు చుండిరిగాని మనల నభివృద్ధిలోనికి దెచ్చుటకు గాదు. పయోముఖ విషకుంభమువంటి మనస్సుగల వారలై మనలను లాలించి ధనమును చందా మూలముగా పోగుజేసి కపటప్రేమలు చూపించి మనలను మాయజేయ జూచుచున్న మతాంతరుల మాటలు విని మోసపోకుడు.

మన విషయమై పాఠశాలలను స్థాపించెదమనియు, మనల నున్నతస్థితిలోనికి తెచ్చెదమనియు, మనలగూర్చి శిరసావహించి పనిచేయుదుమనియు నొక్కి వక్కాణించుచున్న క్రైస్తవులు మన అలుసుతనమును జూచిగదా యిట్టి గాంభీర్య వాక్యములు పలుకుచుండిరి. గడ్డిపరకలు వెంటిగానేర్పడి మదపుటేనుగును బంధించుచున్నవను లోకోక్తిని మీరు వినియుండలేదా? ఆవిధముగానే మనమందరము నేకీభవించి పైచెప్పిన కపట ప్రేమలకు మోసపోక మేలుగాంచి మనస్వల్ప నిమ్న జాత్యభ్యుదయమునకై మనమే శ్రద్ధవహించినచో యితరుల సహాయము మన కనవసరము.

క్రైస్తవులు స్థాపించబోవు పాఠశాలకు మనము ధనసహాయము చేయనేటికి? క్రైస్తవులు స్థాపించిన పాఠశాలకు నందరు చందాలు నిచ్చినను నది క్రైస్తవుల బడి యనబడునేగాని పంచముల దనబడదు. అదియునుగాక వారు స్థాపించిన పాఠశాలయందు వారి జాతీయగ్రంథములను బెట్టి మనచే జదివించి మనలను మతాంతరులను జేయు నుద్దేశముతో నిట్టి పాట్లుపడుచుండిరని చెప్పుటకు సందేహములేదు. ఈవిషయమై పంచమ సోదరులు బాగుగా యోచింతురు గాక.

సీతయం, జర్మా, బోడ చిట్టెయ్య.

## ప్రకటన.

ది ౧౦-౪-౨౧ ఆదివారము సాయంత్రం ౬ గంటలకు కాకినాడ బ్రాహ్మసమాజమున ఉపాసన జరుగును.

ఆచార్యులు: శ్రీయుత పెద్దాడ రామస్వామిగారు ఎమ్.ఎ.

పమ్మిని వెంకటప్పయ్య,
కార్యదర్శి.

**The Dharma Sadhani Press,**
COCANADA.

*All Kinds of Job work*
*in*
**English & Telugu**
*Promptly and Neatly*
*executed.*

## యోగము.

పరోక్షము: అపరోక్షము.

ధర్మజీవనమునకు తోడ్పడు ఉత్తమ గ్రంథరాజము.

భక్తాగ్రేసరులు.

బ్రహ్మానంద కేశవచంద్రునిచే

విరచితమగు

సుప్రసిద్ధ గ్రంథమునకు

ఆంధ్రీకృతము.

వెల వీ. పీ. ఖర్చులతో **5** అణాలు.

వలయువారు:—

ధర్మసాధనీ కార్యస్థానము,

కాకినాడ.

అని వ్రాయవలయును.

## కేసరి—పత్రత్రయము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగాను పోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళనొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీవ్యాధులను కుదుర్చును. 24. డో సు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, విస్ఫోటక, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి సుఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. … 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషము, సన్నిపాతకొండ, మన్యసమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,

ఎగ్మోర్, మదరాసు.

# P. SUBBA ROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

# పి. సుబ్బారాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజావూరు.

### ఓమం వాటర్.

42. ఇది సాధారణమైన బజారులయందు పెద్ద సీసాలలో అమ్మే ఓమం వాటర్ కాదు మాయందు తయారు చేయబడిన పైజెప్పిన ఓమం వాటర్ ¼ అవున్సు సీసాలయందు అమ్మబడుచున్నది దీనిబొట్లు లెక్కతో ఉపయోగించిన చాలును. యీ చిన్న సీసాలోనిది 24 అవున్సు పరిశుద్ధమైన ఉదకమును చేర్చుకొన్న యెడల బజారులయందు అమ్ము ఓమం వాటర్ కన్న మిక్కిలి మేలైన ఓమం వాటర్‌ను నిచ్చును. కడుపు ఉబ్బసం. కడుపునొప్పి, అగ్నిమాంద్యము, అజీర్ణభేది వీటికి యిచ్చిన యెడల సౌఖ్యమగును జీర్ణశక్తి యగును. మరిన్ని. కలరాయను వాంతిభేది రోగమునకు దీని నిచ్చి తగుమైన గుణమును గాన్పించడమయినది. దీని ఖరీదు సీసా 1 కి అణాలు 8.

వి. పి. ఖర్చు 1 మొదలు 6 సీసాల వరకు అణాలు 7 ప్రత్యేకము.

### బొల్లికి మందు.

పైన వ్రాయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని జాత్యాలకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి పి, చార్జి 7 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధములయొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# అమృతాంజనము.

## సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్తక్యాలండరు

విక్రియమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0-4-0 వి. పి. ఖర్చులు సహా 0-6-0

వెంటనె వ్రాసుకొనవలయును.

| లామరతైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0-6-0 | డబ్బి 1 కి, 0-2-0 | సీసా 1 కి, 0-12-0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబ్బితో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౮౯, ఫేరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదాస్సు.

11 APR. 21

శ్రీమాన్ వైద్యరత్న పండిత
డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

## ఆయుర్వేదాశ్రమము.

55, ఆచారప్పన్ వీధి, జార్జిటవున్, మదరాసు.

ఇందు, మామూలురీతిగా మందులు విక్రయింపబడును.

ప్లేగు, కలరా, ఇన్‌ఫ్లుయెంజా మున్నగు వ్యాధులకును. ఇతరత్ర వ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణయించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

ఎన్. మాధవమీనన్ (ఆయుర్వేదాచార్య)

తంతి విలాసము } డి. దేశికాచార్యులు,
పండిట్ — మదరాసు. } జాయింటు ప్రొప్రయిటర్లు.

## ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.

| | 1 సం॥ | ½ సం॥ | ¼ సం॥ |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ ,, | ,, 40 | ,, 24 | ,, 16 |
| ¼ ,, | ,, 24 | ,, 16 | ,, 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానె చెల్లింపవలెను.

**Reg. No. M. 1094.**

The Dharma Sadhani, Cocanada.

(Printed and Published by K. Hanumanta Rao, at the Dharma Sadhani Press, Cocanada.)

**V. P.** *Rs.* *As.* **To M. R. Ry.**